**PROFESSOR JAYASHANKAR TELANGANA STATE AGRICULTURAL UNIVERSITY**
**Admn. Office, Rajendranagar, Hyderabad**

PRO/123/2018. తేది:9-08-2018

వి.సుధాకర్
పౌరసంబంధాల అధికారి

పత్రిక ప్రకటన

యంత్రాలతో వరినాట్లు వేసే విధానాన్ని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి గురువారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పరిశీలించారు. రాజేంద్రనగర్‌లో వరిపరిశోధనా కేంద్రంలో ఏర్పాటుచేసిన ఈ ప్రదర్శనను ఉపకులపతి డా॥వి.ప్రవీణ్‌రావు, వ్యవసాయశాఖ ముఖ్యకార్యదర్శి సి.పార్థసారధితోపాటు వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో వచ్చిన రైతులతో కలిసి పరిశీలించారు. ముందుగా ఆయన మ్యాట్‌పై నారు పెంచే విధానాన్ని, నారు పెంచడానికి కావాల్సిన సన్నద్ధతను దగ్గరుండి పరిశీలించారు. అనంతరం వరినాట్లు వేసే యంత్రాలను నడిపి వాటి పనితీరును వివిధ కంపెనీల ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. మనుషులతో నాట్లు వేసేకన్నా, యంత్రాలతో నాట్లు వేయడం వల్ల సమయం, ఖర్చు కూడా అధా అవుతుందని మంత్రి అన్నారు. ప్రస్తుతం కూలీల కొరత వ్యవసాయ రంగానికి, రైతులకు ఎంతో ఇబ్బందికరంగా మారిందని, వరి పంటలలో యాంత్రీకరణ పెద్ద ఎత్తున ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అధికప్రాధాన్యత ఇస్తోందన్నారు. వరినాట్లు వేయడంలో యాంత్రీకరణ అవసరం ఎంతో పెరిగిందని, అలాగే యంత్రాలపై నాట్లు వేసేందుకు అవసరమైన రీతిలో నారుమడులు పెంచడంపై రైతులలో అవగాహన పెంచాలని సూచించారు. రైతులకు నచ్చిన కంపెనీల నుంచి యంత్రాలను కొనుగోలు చేసుకొనే వెసులుబాటును కల్పిస్తామన్నారు. కంపెనీల విషయంలో ప్రభుత్వం ఎలాంటి జోక్యం చేసుకోదని అన్నారు. వ్యవసాయంలో యాంత్రీకరణ ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో పరిశోధనా సంచాలకులు డా॥జగదీశ్వర్, వరి పరిశోధనా కేంద్రం హెడ్ డా॥ప్రదీప్, హార్టికల్చర్ కమీషనర్ వెంకట్రామిరెడ్డితోపాటు, వ్యవసాయశాఖ అధికారులు, వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆ తర్వాత వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో రైతులతో మంత్రి ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పౌరసంబంధాల అధికారి